ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 21 : నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డేను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ హాజరై మాట్లాడారు. విద్యార్థినులకు చదువే ఆయుధమని, చదువుతో ఉన్నత స్థానాల్లో నిలవవచ్చని అన్నారు. కళాశాలలో మొత్తం 1200 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారని ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు చిన్నయ్య, ఖాలిక్, విజయానంద రెడ్డి, జైపాల్‌రెడ్డి, అధ్యాపకుడు నర్సయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచన

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

కంఠేశ్వర్/ ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 21 : ప్రస్తుత వానకాల సీజన్‌లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కోసం కేంద్రాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు కృషిచేయాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. కలెక్టరేట్‌లో అధికారులతో శనివారం సన్నాహాక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అక్టోబర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకురానున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ సీజన్‌లో సుమారు 4.10 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారని, 11.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో సన్న రకం ధాన్యం 85 శాతం ఉటుందని వెల్లడించారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించే ధాన్యాన్ని మినహాయిస్తే ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలకు సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశమున్నట్లు భావిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 480 పైచిలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏ-గ్రేడ్ రకానికి రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 మద్దతు ధర అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్డీవో సాయాగౌడ్, డీఎస్‌వో అరవింద్‌రెడ్డి, సివిల్ సప్లయీస్ డీఎం రమేశ్, డీసీవో శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగూబాయి, డీపీఎం సాయిలు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

యానంపల్లిలో పంటను పరిశీలిస్తున్న ఏవో సుధామాధురి

డిచ్‌పల్లి/ బాల్కొండ/ మోర్తాడ్, సెప్టెంబర్ 21 : డిచ్‌పల్లి మండలంలోని యానంపల్లిలో పంటలను ఏవో సుధామాధురి శనివారం పరిశీలించారు. సుడిదోమ ఆశిస్తున్నట్లు గుర్తించి, రైతులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఏఈవో రూపేశ్, రైతులు ఉన్నారు. బాల్కొండ మండల శివారులోని పంటలను మండల వ్యవసాయాధికారిణి లావణ్య, వ్యవసాయ విస్తరణాధికారిణి రేష్మతో కలిసి పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరికి ఆకు ఎండు తెగులు, అగ్గి తెగులు, సుడిదోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించి, నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మోర్తాడ్ గ్రామంలో వరిపంటలను వ్యవసాయాధికారి హరీశ్ పరిశీలించారు.

జిల్లా సెషన్స్ కోర్టు ఇన్‌చార్జి పీపీగా రాజారెడ్డి

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 21 : జిల్లా కోర్టు ఇన్‌చార్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది, పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మాదస్తు రాజారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. పోక్సో కోర్టు స్పెషల్ పీపీగా ఉన్న ఆయన.. జిల్లా స్పెషన్స్ కోర్టులో పోలీసుల తరపున క్రిమినల్ కేసులను ప్రాసిక్యూషన్ చేయనున్నారు. రాజారెడ్డి గతంలో జిల్లా స్పెషన్స్ కోర్టు పీపీగా మూడేండ్లపాటు విధులు నిర్వర్తించారు. ఆయనకు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్‌రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేదార్, బార్ అధ్యక్షుడు జగన్‌మోహన్, న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

రైల్వేస్టేషన్‌లో డాగ్‌స్క్వాడ్ తనిఖీ

రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

వినాయక్ నగర్, సెప్టెంబర్ 21 : మత్తుపదార్థాల నియంత్రణలో భాగంగా నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో జీఆర్‌పీ (గవర్నమెంట్ రైల్వే పోలీస్)తో పాటు నిజామాబాద్ వన్‌టౌన్ పోలీసులు శనివారం డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. రైళ్లలో గంజాయి, నల్లబెల్లం, క్లోరో హైడ్రేట్, కల్తీ మద్యం తదితర మత్తుపదార్థాల రవాణా జరగకుండా తనిఖీలు చేపట్టినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి, వన్‌టౌన్ ఏఎస్సై లాయఖ్‌అలీ, డాగ్‌స్క్వాడ్ ఇన్‌చార్జి మోహన్ తెలిపారు. ప్లాట్‌ఫాంలు, పార్సల్ కార్యాలయం, ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేశారు.

జెండాకు ప్రత్యేక పూజలు

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 21 : జెండా బాలాజీ ఆలయంలో జాతర ఉత్సవాల అనంతరం పూలాంగ్ వాగు ఒడ్డున విడిది చేసిన స్వామి వారి జెండాకు భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. వంశపారంపర్య అర్చకుడు అజయ్ సంగ్వాయి నేతృత్వంలో ఉత్సవమూర్తులకు పూజలు చేశారు. మంగళవారం ఉదయం పూజల అనంతరం జెండాను తిరుపతికి తరలిస్తామని తెలిపారు.

జెండాకు పూజలు చేస్తున్న భక్తులు

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Jallapuram Mohan** S/o Jallapuram Rajanna, Age 54 Yrs, Occ: Business, R/o H.No.1-1/11, Aloor (V) Armoor (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Jallapuram Laxmi** (Co-Borrower). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

G.I Sheet Godown and RCC Roofed Ground and First Floor building bearing No.1- 1/319, constructed on Open Plot in Sy No.1627/బి, admeasuring total site area of plot (78'-0"+77'-0")/2 + 65'-0" = 5037.50 Sq.fts or 559.72 Sq.Yds or 467.99 Sq.Mtrs out of which G.I Sheet Plinth area 3162 Sq.fts and RCC Building Ground Floor 267.54 Sq.fts and First Floor 267.54 Sq.fts situated at Aloor village of Armoor mandal, Gram Panchayat Aloor, Mandal Parishad Armoor, District and Zilla Parishad Nizamabad Regn.Dist Nizamabad and Regn.Sub Dist. **Bounded by: North ::** Road, **South ::** Plot of T.Chinna Reddy, **East ::** Plot of Kurme Suresh, **West ::** Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:98480 94409

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రుద్రూర్, సెప్టెంబర్ 21 : మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చెన్నప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ తెలుగు-2, పీజీటీ జువాలజీ-1, టీజీటీ ఇంగ్లిష్-1, టీజీటీ మ్యాథ్స్-1 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, బీఈడీ, టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు ఈనెల 23న ఆదర్శ పాఠశాలలో హాజరుకావాలని సూచించారు.

మైనార్టీ కళాశాల, పాఠశాల తనిఖీ

కోటగిరి, సెప్టెంబర్ 21 : మండలకేంద్రంలోని మైనార్టీ జూనియర్ కళాశాల, రెసిడెన్షియల్ పాఠశాలను మైనార్టీ విభాగం జిల్లా రీజినల్ లెవెల్ కో-ఆర్డినేటర్ (ఆర్ఎల్‌సీ) మహ్మద్ బషీరుద్దీన్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఆహారం ఎలా ఉందని తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ మహ్మద్ ముబీన్ ఉన్నారు.

ఇంటింటి ఓటరు సర్వేను పూర్తిచేయాలి

జక్రాన్‌పల్లి/సిరికొండ, సెప్టెంబర్ 21 : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈనెల 26వ తేదీలోగా ఇంటింటి ఓటరు సర్వేను పూర్తిచేయాలని ఆర్డీవో రాజేందర్ సూచించారు. జక్రాన్‌పల్లి మండలకేంద్రంలో బీఎల్‌వోలతో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓటరుజాబితాలో మార్పులు, చేర్పులను ఈనెల 26లోగా వరకు పూర్తిచేయాలని అన్నారు. సమావేశంలో తహసీల్దార్ కిరణ్మయి, డిప్యూటీ తహసీల్దార్ దత్తాద్రి, ఆర్ఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఇంటింటా ఓటరు సర్వేను పకడ్బందీగా, గడువులోగా పూర్తిచేయాలని సిరికొండ ఎంపీడీవో మనోహర్‌రెడ్డి అన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

రుద్రూర్, సెప్టెంబర్ 21 : పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభల నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో వర్ని లో విద్యార్థులకు శనివారం క్రీడాపోటీలు నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్, క్రీడల సామాజిక కార్యకర్త రాజయ్య, నాయకులు నాగనాథ్, నాని, శేఖర్, మహేశ్, గోపాల్, రాకేశ్ పాల్గొన్నారు.

29న ఉచిత మెగా వైద్యశిబిరం

సిరికొండ, సెప్టెంబర్ 21 : వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఈనెల 29న మండలంలోని తూంపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు హెల్పింగ్ ఆర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ తెలిపారు. ధర్పల్లి సీఐ భిక్షపతి, ఎస్సై రామును ఫౌండేషన్ ప్రతినిధులు శనివారం కలిసి శిబిరానికి హాజరుకావాలని ఆహ్వానించారు.

తిరుమల పవిత్రతను కాపాడాలి

సుభాష్‌నగర్, సెప్టెంబర్ 21 : ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని తిరుమల ఆలయ పవిత్రతను కాపాడాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేశ్ ఠాకూర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లడ్డూలో కల్తీ నెయ్యి వాడుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు సమగ్ర దర్యాప్తు జరపి, దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు.

పేకాటస్థావరంపై దాడి

కోటగిరి, సెప్టెంబర్ 21 : మండలంలోని లింగాపూర్ గ్రామసమీపంలో పేకాడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఎస్సై సందీప్ కథనం ప్రకారం.. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ విష్ణుమూర్తి ఆదేశాల మేరకు పేకాటస్థావరంపై దాడులు నిర్వహించి, పేకాడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారి నుంచి రూ.46,069, ఐదు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని, పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

సైన్స్ భవన నిర్మాణ పనుల పరిశీలన

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 21 : టీయూలో సైన్స్ బిల్డింగ్ నిర్మాణ పనులను రిజిస్ట్రార్ యాదగిరి శనివారం పరిశీలించారు. సకాలంలో భవనాన్ని పూర్తిచేసి ఇవ్వాలని ప్రభుత్వ ఏజెన్సీ తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్, ఉమెన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఇంజినీర్ సాయన్నను రిజిస్ట్రార్ కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఇందల్వాయి, సెప్టెంబర్ 21 : మండలంలోని లిరిగాపూర్ గ్రామానికి చెందిన చాకలి రాము అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోపి దవాఖానకు వెళ్లి రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి/ మోస్రా (చందూర్), సెప్టెంబర్ 21 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. డిచ్‌పల్లిలో పోషణ మాసం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా ఆయన హాజరై పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. ప్రీ స్కూల్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి, తారాచందర్‌నాయక్, జిల్లా సంక్షేమాధికారిణి రసూల్‌బీ, డీఎంహెచ్‌వో రాజశ్రీ, సీడీపీవో స్వర్ణలత, డిచ్‌పల్లి మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ సంతోష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మమత, బుజ్జి, రాధాలక్ష్మి, సరిత, సునీత, శోభ, వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. మోస్రా మండలకేంద్రంలో బోధన్ సీడీపీవో జానకి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వినోద, తహసీల్దార్ మారుతి, ఎంపీడీవో ప్రవీణ్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం ముఖీం పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'స్వచ్ఛతా-హీ సేవా'

కంఠేశ్వర్/ ధర్పల్లి, సెప్టెంబర్ 21 : జిల్లావ్యాప్తంగా స్వచ్ఛతా-హీ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నగరంలోని 20వ డివిజన్‌లో కార్పొరేటర్, వార్డు ఆఫీసర్, మెప్మా సిబ్బంది, ఎస్ఎస్‌జీ మహిళలు రోడ్డును శనివారం శుభ్రం చేశారు. నాగారంలోని డంపింగ్ యార్డు వద్ద మున్సిపల్ సిబ్బంది చెట్లను తొలగించారు. గంగస్తాన్ ఫేజ్-3లోని నుడా పార్క్‌లో శ్రమదానం చేశారు. నగర మేయర్ దండు నీతూకిరణ్, మున్సిపల్ కమిషనర్ మకరంద్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ నుంచి పూలాంగ్ చౌరస్తా వరకు శానిటేషన్ వాహనాల ర్యాలీని నిర్వహించారు. ధర్పల్లి మండలంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు.

దవాఖాన నుంచి ఒకరి అదృశ్యం

ఎర్రన్న

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 21 : నగరంలోని ఖలీల్‌వాడిలో ఓ ప్రైవేట్ దవాఖానకు చికిత్స కోసం వచ్చిన వ్యక్తి అదృశ్యమైనట్లు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు తెలిపారు. నిర్మల్ జిల్లా పొన్కల్ మండలం అనంతపేట్ గ్రామానికి చెందిన బొజ్జ ఎర్రన్న (55) మతిస్థిమితంగా లేకపోవడంతో కుటుంబీకులు దవాఖానకు తీసుకువచ్చారు. ఎవరికీ చెప్పకుండా దవాఖాన నుంచి వెళ్లిపోయాడని, ఆచూకీ లభించకపోవడంతో కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్‌హెచ్‌వో సూచించారు.

సంక్షిప్తంగా..

- **టీయూకి రెగ్యులర్ వీసీని నియమించాలి -** డిచ్‌పల్లి, సెప్టెంబర్ 21 : టీయూకి వెంటనే రెగ్యులర్ వీసీని నియమించాలని ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ శాఖ అధ్యక్షుడు శివ అన్నారు. టీయూలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కావస్తున్నా రెగ్యులర్ వీసీని నియమించకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు దినేశ్, యూనివర్సిటీ ఉపాధ్యక్షులు రాజు, అశోక్, తరుణ్ పాల్గొన్నారు.
- **మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత -** పొతంగల్, సెప్టెంబర్ 21 : మండలంలోని సోంపూర్‌లో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శనివారం పట్టుకున్నట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
- **సాలూరా మండలంలో ఏడు.. :** బోధన్ రూరల్/శక్కర్‌నగర్, సెప్టెంబర్ 21: సాలూర మండలంలోని మందర్న శివారులో ఉన్న మంజీరా నది నుంచి శుక్రవారం రాత్రి ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తహసీల్దార్ శశిభూషణ్ శనివారం తెలిపారు. సాలూర మండలంలోని మంజీరా ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రూరల్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ వాహనాలపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై మశ్చేందర్ రెడ్డి తెలిపారు.
- **వానరానికి అంత్యక్రియలు -** పొతంగల్, సెప్టెంబర్ 21 : మండలంలోని కొడిచర్ల గ్రామశివారులో శనివారం ఓ వానరం ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి మృతిచెందింది. గమనించిన రైతులు, యువకులు భజన కార్యక్రమాలతో వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు.
- **ఓటరు జాబితాలో సవరణలు:** ఏర్గట్ల, సెప్టెంబర్ 21: మండలంలోని బట్టాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటరు జాబితాలో సవరణ చేపట్టారు. గ్రామంలోని పది వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లలో వారి కుటుంబంలో ఉన్న ఓటర్లందరూ ఒకే వార్డులో ఉండేలా సవరణ చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మ, కారోబార్ సతీశ్ పాల్గొన్నారు.
- **స్వర్గరథం అందజేత :** బాల్కొండ, సెప్టెంబర్ 21 : మండలంలోని కిసాన్‌నగర్ గ్రామానికి చెందిన నర్సింగ్ దాస్ శర్మ, దేవేందర్ శర్మ స్మారకార్థం స్వర్గరథాన్ని వారి కుటుంబ సభ్యులు శనివారం గ్రామపంచాయతీకి అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాజలింగం, నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్, కొండ్రా నవీన్, ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రేణుకాదేవి, కారోబార్ గణేశ్ పాల్గొన్నారు.
- **పోషణ పక్షోత్సవం:** నందిపేట్, సెప్టెంబర్ 21: పోషణపక్షంలో భాగంగా నందిపేట్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేఖ, సీహెచ్‌వో దేవన్న, పీహెచ్‌ఎన్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు మమత, పద్మ, నర్మద, కవిత, రజ్జ, సౌమ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.
- **స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు కొనసాగాలి:** మోర్తాడ్, సెప్టెంబర్ 21: కమ్మర్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీవో రాజశ్రీనివాస్ అన్నారు. నాగాపూర్ గ్రామంలో శనివారం పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. ప్రతి గ్రామంలో వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని వాటర్‌ట్యాంకులను శుభ్రం చేయించాలని సూచించారు.
- **తహసీల్దార్‌పై ఫిర్యాదు:** ఆర్మూర్‌టౌన్,సెప్టెంబర్21: ఆర్మూర్ తహసీల్దార్ అక్రమార్కులకు అండగా ఉంటూ అసైన్‌మెంట్, ప్రభుత్వ భూముల కబ్జాలకు సహకరిస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. తహసీల్దారు పైరవీకార్లను ప్రోత్సహించేలా ఉందని, వెంటనే ఆయనను సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో కౌన్సిలర్ జీవీ నర్సింహారెడ్డి, నాయకులు ఉన్నారు.
- **ఓటరు జాబితా పరిశీలన:** ఎడపల్లి, సెప్టెంబర్ 21: మండలంలోని గ్రామాల వారీగా ఓటరు సవరణ జాబితాను బోధన్ డీఎల్పీవో మధుకర్ పరిశీలించారు. శనివారం ఆయన మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి, ఎంపీవో మన్మోహన్ శాస్త్రి, కార్యదర్శి నాగరాజు గౌడ్‌కు పలు సూచనలు చేశారు.
- **ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా సూర అనిల్ :** బోధన్ రూరల్:, సెప్టెంబర్ 21: బోధన్ మండలం ఎరాజ్‌పల్లి గ్రామంలో శనివారం సార్వజనిక్ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా సూర అనిల్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతేడాది ఆయన ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంతో ఈసారి కూడా ఆయనను ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం అధ్యక్షుడిని సన్మానించారు.
- **ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం:** రెంజల్,సెప్టెంబర్ 21 : మండలంలోని కందకుర్తి ఉర్దూ మీడియం హెచ్ఎం అబ్దుల్ కరీంను పాఠశాల ఉపాధ్యాయ బృందం శనివారం సన్మానించింది. కార్యక్రమంలో పీఎస్ హెచ్ఎం సయ్యద్‌అత్తర్, ఉపాధ్యాయులు జాకీర్‌హైమద్, ముజాయిద్, సరోజినీ, సిబ్బంది పాల్గొన్నారు.
- **పీఆర్టీయూ జిల్లా కార్యదర్శికి..:** ఏర్గట్ల, సెప్టెంబర్ 21 : పీఆర్టీయూ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు సాధుల గంగాధర్‌ను ఉపాధ్యాం బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఘనంగా సన్మానించారు.
- **పంచాయతీ కార్యదర్శులకు .. :** బోధన్ రూరల్, సెప్టెంబర్ 21: బోధన్ మండలంలోని కొప్పర్గ గ్రామంలో బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి రాజేశ్, పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న కిరణ్‌ను శనివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాములు, రాముల్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
- **నిధులు మంజూరు చేయాలి:** మోర్తాడ్, సెప్టెంబర్ 21: కమ్మర్‌పల్లి మండలం కోనాసముందర్ గ్రామంలో మహిళాసమాఖ్య భవనానికి నిధులు మంజూరు చేయాలని మాజీఎంపీపీ గుడిసె అంజమ్మ ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు కాంగ్రెస్ నాయకుడు ముత్యాలసునీల్‌కు వినతిపత్రం అందజేశారు.

బోధన్‌లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్

బోధన్, సెప్టెంబర్ 21: బోధన్‌లో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించేందుకు కుక్కల నియంత్రణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శనివారం డంపింగ్ యార్డులో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి షెడ్డును మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, ఏఈలు శ్రీనివాస్, కౌన్సిలర్ తూము శరత్ రెడ్డితో కలిసి పరిశీలించారు. వార్డుల వారీగా ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదుల మేరకు ఉన్నతాధికారులకు సమాచారం అందించి, నిజామాబాద్ కార్పొరేషన్ వారి సహకారంతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘననివాళి

బాల్కొండ, రుద్రూర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న పద్మశాలీ, చేనేత సహకార సంఘాల సభ్యులు

ధర్పల్లి/ ఖలీల్‌వాడి/ రుద్రూర్/ సిరికొండ/మోర్తాడ్/బాల్కొండ/ ఆర్మూర్‌టౌన్/ నందిపేట్, సెప్టెంబర్ 21 : తొలి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్పల్లి లో కొండా లక్ష్మణ్ విగ్రహానికి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పాము నారాయణ ఆధ్వర్యంలో, నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రుద్రూర్‌లో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష